The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

హైదారాబాదు, (దక్కన్.)

సం|| చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) MONDAY 25-12-33

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచ్చిన వెలకు పరిమితి లేదు.

సంపుటము౧౨ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం|| పుష్య శు|| ౯ సోమవారము ౨౨-౩-౧౩౪౩ ఫ { సంచిక ౬౪

మాంసముపై మీమాంసము

వివేకానందస్వాముల బోధ

"...మాంసము... దానికి చేసి..."

[illegible]

గోలకొండ గ్రంథాలయము

[illegible]

పల్లెబూరి ప్రజలనివేదనము

పట్వారీ పరీక్షలు

[illegible]

భోగము సూచనలు ౬౦
[illegible] ౨౦
[illegible]
[illegible] ౧౨౦

[illegible]

హైదరాబాద్ దొంగల దోపిడి

(వరిష్ఠం)

[illegible]

యాదగిరి గుట్ట

[illegible]

బీదలకు తిండిలేకుండే సప్తాహము హోత్సవములో ధన్వశమాలు

రామశాస్త్రి [illegible]

రాయిచూర్

[illegible]

కుంతవారం

కుందవారం అను గ్రామంలో విరివిగా ప్లేగుచే చాలా జననష్టము కల్గి దైవానుగ్రహంచే సెమ్మదిరమినది. చాలావరకు జనులు గ్రామమున ప్రవేశించినారు. పుష్యమాసములో సప్త గ్రహములు కూటము కాగలదని, మరల ప్లేగు హెచ్చింపునని రామనిగుడిపెలోనే యున్నారు,

గద్వాల వార్తలు

దిన్నె జాగిరులో గ్రంథాలయ స్థాపనము

ప్రజల యుత్సాహము

గోలకొండ పత్రికాధిపతుల సన్నిధిలోకి

అయ్యా నైజాంయిలాక గద్వాలసంస్థానంలో వవ్వ జే జాగీరు పెదిన్నె గ్రామంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆంధ్ర బాలభారతి గ్రంథాలయము అంగీరసనామ సం॥ర మాఘశు ౫ లు స్థాపింపబడినది. అయితే ద్రవ్య లోపముచే యింతవరకు గ్రంథాలయ పురదృష్టమువల్ల వృద్ధిలోకి రాకపోవడమేకాక నేడు మాగ్రామంలోవుండబడిన విద్యార్థిమాసులున్నూ యితర పెద్దమనుష్యులు గ్రామాధికార్ల ప్రోత్సాహముకల్లనో లేక నైగ్రంథాలయము అదృష్టమువల్లనో నేడు సభజరిగి అందులో

[౧] అధ్యక్షులవారైనా కరణం వేంకోజిలావు సదరు గ్రామంలో బీదబాలురకు విద్యార్థిమానము తెల్లడిపరుచుటకు గ్రంథాలయమును లేర్పాటుచేసినది కాక వారు ప్రజలయొక్క విశమత్యమును గూర్చి విరాటంకముగా విపులపాతముగా వొక్కి వక్కాణించినందులకు సంతసిల్లు చున్నాము,

[౨] అలంపూరు తాలూక జిల్లాపురంగ్రామం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆంధ్రభారతి గ్రంథాలయ సోదాధ్యక్షుల వారైన భీమాచార్లవారు [వారి స్వంత పనులవల్ల అక్కడికి వచ్చియుండిరి. వారువారు కూడ గ్రంథాలయమును గూర్చి వాటివిధానమునుగూర్చి అందుల కట్టుదిట్టములనుగూర్చి బహు కార్యముగా నుపన్యసించిరి

[౩] విద్యనుగూర్చి జిల్లాపురంకరణం వేంకటభీమశేఖరావుగారు దమారమి [ఘంటన్నర] వరకు చాల వివరముగా బీదబాలురకు యితర మారాజులకు ఎల్లరకు తెలియులా నుపన్యసించినదేకాక వారు గ్రామంలో శాశ్వత చందాదారులుగా అయ్యేలాగు చేర్పాటుచేసు యీక్రింద ఏర్పాటు చందార్పాటుచేసినవారి పట్టీలు

౧౫_౦_౦ పట్వారి రాఘవుగారు

౧౫_౦_౦ జిల్లాపురంకరణం వేంకట భీమశేఖరావుగారు

౧౫_౦_౦ అంభఫిరరెడ్డిగారు

౧౫_౦_ ఆంధ వేంకట రామారెడ్డిగారు

౧౦_౦_౦ ఇటికేల రెడ్డెన్నగారు } ౮_౦_౦ కొత్తకు

౫_౦_౦ బింపల్లి లక్ష్మయ్యగారు } దువ్వయంకటన్న గారు

౫_౦_౦ ద వీరయ్యగారు

———

౧౦౫_౦_౦

౮_౦_౦ తంబవేంకప్పగారు

౮_౦_౦ విశ్వబ్రాంహ్మణ వీరప్పాచార్లుగారు

౮_౦_౦ ,, లక్ష్మణాచార్లుగారు

౮_౦_౦ యాజ్ఞి లింగన్నగారు

యీవిధముగా నేటికి యీ మొత్తం చందాలు చేసినవారు విరాటంకముగా చెల్లించుచున్నారు కావున యింకా సెతులు ఎవరెవరి శక్త్యానుసారం యిచ్చేలాగు తీర్మానించుకున్నాము, యెల్లప్పటికి యదేవిధముగా జరుగగలందులకు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహంవల్ల జరుగగలందులకు మేమెంతయు కోరుచున్నాము.

ఇట్లు

రామచంద్రరావు పట్వారి వైపాడు

మొకాం జాగీరు పెదిన్నె

వింతలు విశేషములు

విమానములపై టపా

కరాచీనుండి సింగపూరునకు నూతనముగా వాయువిమానములపై టపాలు తీసికొనిపోవు పద్ధతి యిప్పటినుండి సర్కారువారిచే జరుగబడుచున్నది.

రైలుబండ్లవలన ౧౪ మంది మరణించుట

జోహన్సుబర్గు స్టేషనుకు సమీపమున రెండు రైలుబండ్లు ఎదురెదురుగా కొట్టుకొనుటచే ౧౪ మంది మరణించిరి. ౧౦ గాయములు తగిలెను.

నవలారచయితుని మరణము

లార్డ్ ఫ్రెస్ట్ అను గ్రంథమును రచించిన నవలారచయితుడు సిగరెట్టు త్రాగుచు విదురించెను సిగరెట్టు బట్టలకంటుకొని మరణించెను.

(౧౦౦౦౦) పదివేలరూపాయీల దొంగతనము

రామనాథములో అప్పావుపిళ్లెఅను లోకలుఫండు కంట్రాక్టరు పదివేలరూపాయీలను బేంకులోనిలువ చేయుటకై మధురబోయి అచ్చటవడ్డీ తక్కువగా నుండుటచే రాత్రిరైలులో తిరిగి యింటికి వచ్చుసమయమున ౧౦౦౦౦ రూపాయీలు ట్రంకులో ఉండెను. పాగబండిలో అప్పావుపిళ్లెకు రామపిళ్లెఅను అతిదుస్నేహము కుదిరెను. రామనాథ స్టేషనులో దిగునప్పుడు రామస్వామిపిళ్లె తన ట్రంకుమార్చి అప్పావుపిళ్లె ట్రంకుతీసికొని అదృశ్యుడయ్యెను. కాని అప్పావుపిళ్లెకు ఆ సంగతి తెలియక రైలుదిగి వెళ్లిపోయెను. మరునాడు తెల్లవారగానే తాళముచెవి పెట్టెతెరచి చూచువరకు దెబ్బకొట్టించ నందున స్మృతి తప్పిపడిపోయెను. పోలీసువారు విచారించుచున్నారు.

జెయిలునుండి పారిపోవుట

కాశీపురంలో రంగరాయ, రామరాయలు అను యిరువురుబందిపోటు దొంగతనము చేసినందున శిక్షవిధింపబడెను. వీరు ౧౨ డిసెంబరు తేదిన జెయిలుకడ్డీలనుకోసి ౪౦ గజముల ఎత్తుగల ప్రహరిగోడ దుమికి రాత్రి ఒంటిగంటకు పలాయనమైరి. పోలీసువారు వెదకుచున్నారు,

కార్మిక కార్యక్రమము

జర్మనులో గయాపథూములను బాగుచేయుటచేతను సిటీపాఱుదల పనులచేతను సంవత్సరమునకు యిరువైకోట్ల మార్కుల ఎక్కువ పంటపండించుటకు ఏర్పాటుచేసిరట మరియు ౨౦ సంవత్సరములవరకు రెండులక్షలమంది యువకులను, యువతులను పనిచేయు వంతగా కల్పించెదరట. ఈ కార్యక్రమమున కగుఖర్చును రాబట్టుటకు పనిలేనివారి నిమిత్తము ఖర్చును తగ్గించెదరట. ఎక్కువ ఆదాయమగుటచే ఖర్చు తక్కువయ్యునట.

తుఫానువలన ఒక స్టీమరు నష్టపడుట

లండనునుండి ఇండియాకువెళ్లి సిటీఆఫ్ పారిసుఅను స్టీమరు ఇండియానుండి తిరిగి లండనుకుపోవుటలో తుఫానుతో చిక్కుపడి చాలామందికి గాయములు తగిలి వైద్యశాలలో భర్తీచేయబడ్డారు, యూస్టీమరు బెలాఫ్ బస్కేలోనే తుఫానుచే చిక్కుబడినది. స్టీమరు వర్షాలలో మునుగుటకు సిద్ధముగా ఉండెను [illegible] కెప్టెనుమాస్టరుధర్మ్యగారు ప్రాణముల లెక్కించి [illegible] యొక్క కాపాడెనని ప్రయాణీకులక [illegible] ప్రకటించిరి.

దవడచే మరణములు

౧౨ డిసెంబరు రాత్రి ౧౧-౩౦ గంటలకాలము లండను లోనుండి బయలుదేరిన ఇంపీరియల్ ఎయిర్‌వేస్ కంపెనీవారి విమానము బెల్జియము సమీపమున పడవలో నాల్గవ మైలువద్ద మంచుగడ్డమీద పడిపోయినందున పడవలోని వారందరు చనిపోయిరి, నలుగురు భారతీయులు కూడా నిహతులైరి. తరిమిన్నవారలు మృతిబొందిరి.

౧౪ అడవిఏనుగుల మరణము

మధుర సమీపములోవున్న (వస్తుతి పాతాయికిజర్బు) అడవిచేను కొఁగాపండిన ఉండెను. అచ్చేనును మేయుటకై ౧౪ అడవిఏనుగులు రాబడితినివచ్చి యుమరణించెను ఈ చ యెక్కి గ్రామవాసులు కొరలను వాటి నాగరికత అవయంగ ములనుచూచి భయపడిరి. కాని ధైర్యముచేసి సమీపమునకు చేరి చూచువరకు మరణించియుండెను తర్వాత పరీక్షచే చేసుకు రోగమతగిలినదనియు, చేను చొప్పను భుజను భుజించుటవలన విషప్రయోగుల గుణములచే ఏనుగులు మరణించినవనియు తేలపడినది.

వెండికడ్డీలను రహస్యముగా దిగుమతిచేయుట

ఫ్రెంచ్చేరినుండి ఇద్దరు రైలు ప్రయాణీకులు మద్రాసునకు వచ్చేసిరి వీరు కాలి జోళ్లలో ౩౦౦ తులముల వెండి కడ్డీలను దాచియుంచిరి ౧౫ డిసెంబరు ౧౧ గంటలకు బీచి స్టేషనులో ఎలక్ట్రిక్కు రైలుబండిలో రెండు కాలిజోళ్లు విడిచిపెట్టుట గాన్పించెను. పరీక్షించగా వీటిలోనూడా వెండికడ్డీలు దాచబడియుండెను. పదరు పోతులను సుంకపు శాఖవారు కలపర్చుకొనిరి ఇంత సుంకపుపన్ను తప్పించుకొనుటకై బాధలు.

అమెరికా మద్యపానాభిలాష

అమెరికా రాజ్యాంగము ప్రకారము ఎంతోకాలము నుండి మద్యపానము నిషిద్ధమై యుండెను కాని ఈమధ్య రూజ్‌వెల్టుగారు అధ్యక్షులు (ప్రభువన్నమాట) అయినపిమ్మట అమెరికా ప్రజలు ఆ నిషేధమును తొలగించుటకై అందోళన జేసిరి రూజ్‌వెల్టుగారును మద్యమునకు అనుకూలురుగానే నుండుటవలన క్రమక్రమముగా అనిషేధమును రాజ్యాంగమునుండి తొలగింపబడినది. అప్పుడే సొవియటు (రష్యాదేశము) ప్రభుత్వమువారు ఎప్పటికంటె ఎక్కువ మద్యమును స్టాకులోనుంచుకొని దానిని అమెరికాలో అమ్మింపజేయుటకై అధికమైన ప్రచారమును చేయుటకు తీర్మానించినారు.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం|| పుష్య శుద్ధ ౯
సోమవారము

గ్రామ జనోద్ధరణము

౧౩ బహమన్ ౧౩౪౩ ఫ|| శనివారము నాడు హైదరాబాదు సివిల్ సర్వీస్‌లో చేరినవారి యెదుట ఉపన్యసించుచు సర్. అక్బర్ హైదరి గారు ప్రస్తుతము అన్నిటికంటె ముఖ్యతమమైనది, గ్రామజనోద్ధరణమని చెప్పినదానిలో గంభీరమైన సత్యముగలదు. వ్యవసాయకుల శరీరస్థితిని సంఘమందు వారికిగల పలుకుబడిని మరియు వారినీతిని మరచిదశకు తెచ్చుటకును, వారిసంపదను వృద్ధి చేయుటకును ఎంతజేసినను ఎక్కువగానేరదనుమాటకూడ సత్యమే. అనగా మనజిల్లాగ్రామాదుల ప్రజల స్థితిగతులు అంతశోచనీయముగా నున్నవని ఆర్థికమంత్రిగారు గ్రహించియుండుట చాలా మెచ్చదగిన విషయము.

గ్రామములలో అధికసంఖ్యాకులు వ్యవసాయకులే రాష్ట్రమున కంతయు వ్యవసాయకులు మూలస్తంభమువలెనున్నారు. ఇది పరిశ్రమలకు మంచికాలము. ధనవంతులలో గొప్పగొప్పవారందరు ఈకాలమున విశేషముగా పరిశ్రమల వృత్తియందుండు వారిలో గనిపించుచున్నారు. అట్టిపరిశ్రమలు తయారుచేయు పదార్థసముదాయమంతయు వ్యవసాయకులు ఉత్పత్తిచేయు ముడిపదార్థములనుండియే చేయవలసియున్నది. పల్లెలురాకపోకల సౌకర్యములకు దూరమైయుండుట వలన అచ్చట నవీననాగరికతలో ముఖ్యావసకమగు విద్యనునేర్పు ఉపాధ్యాయులు లభించకున్నారు ఇందువల్ల నగరములలోను పట్టణములలోను వ్యాపారపరిశ్రమలలోను పనిచేయువారును పల్లెవ్యవసాయకులనుండిఅతితక్కువగాముడివస్తువులను ఏదో ఒకవిధమున సంపాదించుటయు తాము తయారుచేసిన వస్తువులను తిరిగి పల్లెలకే భరింపరాని ధరలకు అంటగట్టుటయు పరిపాటియైనది. మరియొకటి యేమన వ్యవసాయకులమీద పన్నుభారము దుర్భరమైయున్నది. వారిఆదాయమాకాలము కూడ అననుకూలమగుటచే ఖర్చుకు సరిపోవుటలేదు. వీటికన్నిటికిలోను వ్యవసాయకుని అనాగరికతచే అతడు పరపీడాస్వభావులగు కొందరు అధికారుల బాధకు ఇతరవృత్తులవారికంటె విశేషముగా లోనగుచున్నాడు. వెట్టిచాకిరి లంచములు, అక్రమపువసూళ్లు ఇవన్నియు దానిలక్షణములేగదా!

కావున హైదరిగారి మనస్సును బాధించిన సమస్య అతిముఖ్యమైనది. వారు సివిల్‌సర్వీస్ అధికారులుగనుండి జిల్లాలకు పోబోవువారికి యిచ్చిన హితబోధ అంతకంటె ముఖ్యమైనది. ప్రతిజిల్లాకును గ్రామజనుల కష్టములను శ్రద్ధతో విచారించి వాటినివారణకై తొందరజూపు అధికారి ఒక్కొక్కడుండిన నిజాంరాష్ట్ర గ్రామములన్నియు అచిరకాలములో అపూర్వశోభను పొందగలవనుటకు సందియములేదు. ఇప్పుడున్నట్లే పల్లెలలో విశాలమైన స్థలములో ప్రాణవాయువుతప్ప ఇతరసౌకర్యములు సుఖపడుటకు లభించవు

ఇట్లు గ్రామజనోద్ధరణసమస్య ముఖ్యతమమైనదని ఒప్పుకొన్న తర్వాత దానిపరిష్కారవిధము ఆలోచించవలసిన విషయము ఎవరెన్ని పరిష్కారములు చెప్పినను వాటిలో ఈ చెప్పబోవు ఏర్పాట్లులేకున్న అవి సంపూర్ణములు కాజాలవు. అందు మొట్టమొదటిదేమనగా రైతులవృత్తికి సంబంధించిన విద్యను నవనాగరిక కాలములో ఇతరుల టక్కులకు పీడలకు భయపడి లేక తెలివిలేక లలొంగుపట్టి అజ్ఞానమును బాపుటకు ముఖ్యమగువిద్యను పల్లెజనులకు ఉచితముగా అందజేయుట. అట్టివిద్యను వ్యవసాయకుల కాలసౌకర్యములనుబట్టి నిర్బంధముగా నేర్పుటకు యేర్పాటు లుండవలెను. రెండవది రైతుల ఆదాయము ఇప్పటికంటె వృద్ధియగువరకు వారిపై పన్నులభారము తేలికజేసి నీచాధికారులు వారలను అక్రమముగా పీడింపకుండునట్లు జూచుట. ఈవిధముగ ఖర్చుతగ్గి ఆదాయముహెచ్చి వ్యవసాయకుడు కొంత మిగిల్చుకొనగల్గుచు అర్థనమయమున నవనాగరిక ప్రపంచమందు తెలివితో మెలగుట నేర్చుకొనువరకు వానిస్థితి బాగుపడదు.

జటప్రోలు సంస్థానములో శిస్తులమాఫీ

అజెమహాక్కమా తహశీల్ సమస్థాన్ జటప్రోలు
తా౹౯-౩౯ ౧౩౪౩ ఫసలి

మొకద్దమా

సన్ ౧౩౪౩ సాలెవాలీ బకాయవసూలు విషయంలో మొకద్దంపట్వారి యూన్ దేవరకుసమస్థాన్ వాజె—

పైమొకద్దమాలో ప్రాయంచేదేమనగ యిపుడు ధాన్యమునకు ధరలు లేకపోవటమువల్ల మవుజాల హాలాతునుబట్టి ఖాలుసాలో తరీపై రు ౧కి ౦|౦ ఖుష్కిపైన రు ౧కి ౦|=|౯ కమ్మిచాయబడి శ్రీశ్రీ మహారాణీగారు దయాపూర్వకముగ సమస్థానం యిలాకలోకూడ తరితిఖసల్ పైన ధారావాహంతున అగరు జబీలో వుష్టాదవుండి తాబికొస్తు అయినను ఆదేచావా మాఫీచేయుటకు ఆబితాబిను ఫసలాకొస్తు అయినరొమెుత ఆబిరకంలో తాదీకిని సబురకం వసూల్ చేయుటకు ఖుష్కి పైన మల్కీతఖపల్లెలో దాకాకం ఓ జాస్తి ఖాతాగల జమీనుల పైన రు ౧కి ౦|=| వంతుమాఫీ చేయుటకు మొటిగిదస్తు పైన జమీన్ మాయిసయ్యతు ధోగదు మాఫీచేర్పాటు చాయద మునని అంతవరకు రు ౧కి ౦|౦| వంతును కమ్మిమాఫీపైన బకాయింబా వుంచవలసినదని తాకీదకం తహశీలుదేయుటకు నదరు మహాకమానుంచి నిశాన్ ౧౩౪౩ తా ౧౯ దైనల్ పాస్ మంజుం రాబడినదిగాన అప్రకారం అసల్ జమాపూరు మాఫీ గ్రామాదులసెంబరి వారిఖాతాయిదారు యిష్టసంతత్ వసూలుగ వా (౧) రోజాలమునుదతులో మరత్తు చేస్కొని సరిఖుదఖాత వసినది వారాన ఖాతాగల జమీనులను యిదిఖాతాల్లో సరిఖు చాయునలసినని లేనియెుంచోకనగ యిటువంటిఖల్లాకు మాఫీ యివ్వలేదు. ముద్దతులోపట రఖ్బానులు చేసికొని ఆజరుకానిరైతుల బిలాసంబాయును మొహత్తులు కాజాలదును.

బియ్యపుధర హెచ్చించుటకు కమేటీ

డిల్లీలో గవర్నమెంటు మెంబరు బియ్యపుధరలను హెచ్చించుటకు ఉపాయములను కనుగొనుటకు కొందరుల కమిటీనియమించుటకు ఉపాయములను కమిటీ. ఏరాష్ట్రములలో ఎలతరపంట పండిన దియును, ఇండో-చైనా, సయాము, బర్మా మొదలగు ప్రాంతములనుండి బియ్యముదిగుమతి [illegible] యిన్ని రకములను పరిశీలించిరి. నైజాం రాజ్యములో దినుసులకు తగుబియ్యము [illegible] పూర్వపు ధరలను [illegible] హెచ్చించిన విషయము చర్చింపబడెను బియ్యపుధర కాలముకు పరిశీలనములు ప్రకటించిరి [illegible] [illegible] మణుగులకు [illegible] ఇప్పుడు [illegible] సరసపరచు వేయవలెను.

నోటీసు

ఆంధ్ర గ్రంధమండలి నిజామురాష్ట్ర చందాదారులకు మా యేజంటు తూములూరి ఆంజనేయ శాస్త్రిగారిద్వారా చాలమంది చందాదారులుగా చేరియుచున్నారు. శాంతిపర్వమునుండి మా గ్రంధమండలివి ప్రచురణములు టీక తాత్పర్యసహితముగా వెలువడుచున్నవి. పూర్వపు ప్రచురణాలు టీకలేనందున చందాదారులకు యివ్వజాలకున్నాము. త్వరలో భారతము చివర అయినవెంటనే ఆదిపర్వము మొదలు శాంతిపర్వముగల అన్ని పర్వములు వివరణలతోను,విశేషాంశములతోను వెలువడును. యిప్పటి పుస్తకములు తీసుకొననిచో యివి లోపించవచ్చును. కావున మా చందాదారులు మాయందాదరముంచి మాఎజంటుద్వారా పంపిన, శాంతి ప్రథమ, ద్వితీయ భాగములను రానున్న తృతీయభాగమును తీసుకొన ప్రార్థితులు.

భారతము 18 పర్వములు 18 సంపుటములలో వచ్చునుగాన తెలియగోరుచున్నాము.

విధేయుడు
కోటంరాజు వెంకటమన్నారావు ప్రసాదరావు బి. ఏ.
ప్రొప్రైటరు

సికింద్రాబాదు జిల్లాజడ్జికోర్టులో
S. C సూటు నం. ౩౯౯—సన్ ౧౯౩౩
తాతాస్వామి ముద్దయి
బ నాం
కొండాలక్ష్మారెడ్డి మరియిద్దరు— ముద్దాయీలు
బ నాం
౧ కొండాలక్ష్మారెడ్డి వల్లు తిరుపతిరెడ్డి
౨ గుడ్లఈరప్ప వల్లు సాయప్ప
నివాసము— బొవాపురం, తాలీబండపోష్టు
రాజారాయరాయన్ బహద్దరుజాగీరు
హైద్రాబాదునగరం

ఇందువలన తెలియజేయుట యేమనగా పైముద్దయి ౨౧—౧౦—౧౯౩౦ తేది అతని పేర వ్రాసియిచ్చిన ప్రామసరీనోటుబాబతు మీ పైనపాలీ ౧౩౨౦ మూషాయీల దావాచేసి దాని ఖర్చులు, వడ్డితో రాబట్టుకొన కోరుచున్నారు. లేకుండిన గుడ్లాయీరప్ప అయిన మీనుండిన్ని చనిపోయిన కృష్ణారెడ్డియొక్క ఆస్తిని అనుభవించుచున్న కొండాలక్ష్మారెడ్డి అయిన మీనుండిన్ని పై ప్రామసరినోటు ఆధారముచేతనున్న అంతకున్నూ ర్వము వ్యవహారముల ఆధారముచేతనున్ను నసూలుచేసుకొనబరుస్తు కేసవాయిదా ౫-౧-౧౯౩౪ తారీఖునరిక్షైన 3 ఇన్నంబారు ౧౩౪౩ నాడు విచారణకై నిర్ణయింపబడినది. ఆ తారీఖునాడు మీరుగాని మీవకీలుగాని హాజరుకానిపక్షమున మొకద్దమా ఏకపక్షవిచారణ అయి తీర్పియ్యబడును.

సికింద్రాబాదు } అజ్ఞచే
౨౦-౧౨-33 } ఏ. రామస్వామి అయ్యంగారు
సిరిస్తదారు

స్థానిక వార్తలు

హైదరాబాదు సివిల్ సర్వీస్

సర్ అక్బర్ హైదరిగారి హితబోధ

ప్రతిసంవత్సరమును హైదరాబాదు సివిలుసర్వీసు పరీక్షలో అందరికంటె ఎక్కువమార్కులతో ఉత్తీర్ణుడైనవానికి బంగారు పతకమును ఇచ్చుటకు నవాబు [illegible] గారు ఏర్పాటు చేసియున్నారు. ౧౯౩౩ వ సంవత్సరప్రవృత్తిలో మొదటిసారి పరీక్షకు పోయినవారిలో అందరికంటె ఎక్కువమార్కులు సంపాదించినవారు సయ్యదు మహమ్మదు [illegible]. మహమ్మదు ఫరూకీ అనువారికి అంతకంటెకూడ ఎక్కువమార్కులు వచ్చియుండెను. కాని వారు పరీక్షలో ఉత్తీర్ణులగుటకు అది రెండవసారి యగుటచే, వారికి బంగారు పతకమునకు పర్యాయము [illegible] గారికే ఇవ్వబడినది.

ఈపతకమును డిసెంబరు ౧౬ శనివారము సాయంత్రము హైదరాబాదు సివిలుసర్వీసు భవనములో సర్ అక్బరు హైదరిగారు అధ్యక్షులై సయ్యదు మహమ్మదుగారి కొసంగినపుడు హైదరాబాదు సివిలు సర్వీసునకు చేరినవారు చాలమంది వచ్చియుండిరి. సివిలుసర్వీసు భవనముయొక్క రక్షకుడు (వార్డను) అగు మార్మాడ్యూకు పిక్‌తాలు వారి పక్షమున సర్ అక్బరు హైదరిగారికి స్వాగత మొసంగి గౌరవించిరి.

సర్ అక్బరు హైదరిగారు ఇంకెవరైనను అధ్యక్షత వహించుటకు పిలువవలసినదని సూచించిరట, నిజము ఆలోచించినచో సర్ అక్బరుగారికంటె తగినవారు మరెవరునులేరనియు ఎందువలననగా హైదరాబాదు సివిలు సర్వీసును ప్రారంభించినది సర్ అక్బరుగారగుటచే వారు దానికి జనకులనియు [illegible] రూపముగా కీర్తించి పతకమును మహమ్మదుగారికి ఇవ్వవలసినదిగా హైదరిగారిని కోరిరి. మరియు పిక్‌తాలుగారు తమ ప్రవచనములో పతకమును మహమ్మదు ఫరూకీగారికి ఇవ్వక మహమ్మదుగారికి ఇచ్చినది కారణమును వివరించిరి.

అంతట సర్ అక్బరుగారు ఉత్సాహవాక్యములు పలుకుచు పతకమును మహమ్మదుగారికి బహూకరించిరి.

మహమ్మదు ఫరూకీగారు ప్రసంగించుచు సర్ అక్బరు హైదరిగారు తమయొద్ద వచ్చియున్నందుకు కృతజ్ఞతను తెలిపిరి. హైదరాబాదు విద్యార్థులకు తమకొరకు ఏర్పరచిన విద్యాశాలయందు [illegible] సర్ అక్బరు హైదరిగారికి విశేషముగా ఋణపడియున్నదనియు, హైదరాబాదు సివిలుసర్వీసు ఆదర్శములలో ఎంతమాత్రము తక్కువైనది కాదనియు ఫరూకీగారు చెప్పిరి. మరియు ఫరూకీగారు తనతోటి సివిలుసర్వీసువారితోను వివిధ ప్రభుత్వశాఖలు ప్రజలను గౌరవభావమును పొందుచున్నందున మెచ్చుకొనిరి. తుదకు వారు పతకమును సంపాదించిన మహమ్మదుగారిని మెచ్చుకొని ఫరూకీగారు తనప్రసంగమును ముగించిరి.

తర్వాత నీనియరు సివిలు సర్వీసుదారుడగు బ్రదుదీక్షగారు ప్రసంగించుచు రాష్ట్రమునకు ముఖ్యమైన పరిశ్రమలకును, కొందరపల్లెముల ముఖ్యమైనవాటికిని, మంచిస్వేచ్ఛా [illegible] చేయవలసిన అవసరమున్నదని సాధించుటకు వారు రాష్ట్రములు సంపదను వృద్ధిచేయు విషయమునగాని, రాష్ట్రీయుల [illegible] విషయమునగాని ఇంతవరకును సాధింపబడినది [illegible] అనగా సర్కారువారు ఈవిషయమును ఏమీగాని చేయలేదని తన అభిప్రాయమునుగాదనియు, సర్కారువారు అత్యావశ్యకమైన పరిస్థితులలో చేయగలిగినదానినంతయు చేయుచుండినను పరిశ్రమాభివృద్ధికొరకు ఎక్కువ అవకాశములు సన్నిహితముగా సంపూర్ణముగా ఉపయోగింపలేదని మాత్రమే తమ ఉద్దేశమనియు, బ్రదుదీక్షగారు చెప్పిరి. అవకాశము చిక్కినప్పుడు వనికి బూనుకొనుటకు [illegible] సాధన సమగ్రి సంపాదించలేకపోయెను. ఇప్పటికి చాలమంది వ్యవసాయము ముఖ్యముగా జీవించుచున్నారు. చ[illegible] పరిశ్రమలను కొన్నింటిని ప్రారంభించినచో మాడపెట్టిన [illegible] వారికి [illegible] వ్యవసాయము [illegible] పదార్థములను ఉపయో[illegible] వ్యవసా[illegible] కాని, వ్యవసా

యమునకు అవసరమైన వస్తువుల తయారీకి సంబంధించిన పరిశ్రమలు, సర్ అక్బర్ హైదరిగారు [illegible] పరిశ్రమల ప్రోత్సాహమును [illegible] హైదరిగారి [illegible] వ్యాపార [illegible] కార్యక్రమములో [illegible] రాష్ట్రమునకంతయు ఒక ప్రభుత్వపు బ్యాంకును స్థాపింపవలసినదని హైదరిగారితో బ్రదుదీక్షగారు తమ ప్రసంగమును ముగించిరి.

సర్ అక్బరు హైదరిగారి ప్రసంగము

సర్ అక్బర్ హైదరిగారు ప్రశస్తి పత్రోపన్యాసములో మొదట పిక్‌తాలుగారు సివిలు సర్వీసు భవనమునకు సంరక్షకులుగా చేసినసేవను అభినందించి, ఆభవనముతో పిక్‌తాలుగారికి సంబంధ ముండునంతవరకు ఇదివరకువలెనే, వారి హితబోధవలను, మార్గదర్శిత్వములో వారిచేత నేర్పబడినను, సివిలు సర్వీసులో చేరనయువకులు లాభము పొందగలరని యూహించిరి.

తర్వాత హైదరిగారు సయ్యదు మహమ్మదు కిర్మానిగారి ఆకస్మిక దురదృష్టకరమైన మరణమువలన హైదరాబాదు సివిలు సర్వీసుకు కలిగినవష్టము తెలిపిరి. కెరూసలేములో కిర్మానిగారు అంగ్లేయవేషముతో నుండగా ఎవరో యూదు (jew) తో అను భ్రమపుట్టుటవల్ల అల్లరికొగినదనియు, ఆ అల్లరిలో వారు తుపాకిగుండుకు గురియైరని, అప్పుడు వారిప్రక్కనే గుండుదెబ్బకు గురియై మరణింపవలసి వచ్చిన అమెరికా దేశీయురాలగు వనితతో కిర్మానిగారికి సంబంధము లేదనియు హైదరిగారు చెప్పిరి. కిర్మానిగారు ఉత్తములైన హైదరాబాదు సివిలుసర్వీసు సాంప్రదాయములకును, ఇండియా సివిలుసర్వీసు సాంప్రదాయములకును విరోధములేకుండ ప్రవర్తించుచుండిరి.

సివిలుసర్వీసు పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని, పాకము పతకమును సంపాదించిన విద్యార్థిని హైదరిగారు కొనియాడి వారందరును ప్రభుత్వశాఖలో నిలిపింపబడినను విశ్వాసముగాను, ఆత్మత్యాగముతోను సేవచేయగలరని యూహించిరి.

హైదరాబాదు సివిలు సర్వీసు పదునైదుసంవత్సరముల క్రిందట స్థాపింపబడినప్పటినుండి నేటివరకు డెబ్బదియేడుమంది అపట్టాను పొందగలిగిరని సర్ అక్బరుగారు సంతోషించిరి. ప్రభుత్వమువారు ఉన్నతోద్యోగులలో సగమువంతు అనగా ఎంతమందియుండురో అంతమంది సివిలు సర్వీసువారు వుండవలసినదిగా వుద్దేశించియున్నారు, కాబట్టి సివిలుసర్వీసు విద్యార్థులసంఖ్య త్వరలో అంత కాగలదని హైదరిగారు యూహించిరి.

నిజాము రాష్ట్రమునకు మంత్రులలో కొన్నిదను వ్యాపారము తెలుపుచు హైదరిగారు హైదరాబాదు ఇప్పటికి భారతదేశమునందు విజ్ఞాన విషయమున అసాధారణమైన ఖ్యాతిగాంచినదని వచించిరి.

బ్రదుదీక్షగారి సూచనలను గురించి [illegible] సర్కారువారు తమ ప్రజలకు ఇప్పటికంటె ఎక్కువ ఆదాయము, ఎక్కువ సంపద సమృద్ధిగా కలుగువిధముగ తమ శక్తి కొలది పరిశ్రమాభివృద్ధిని ప్రోత్సహించుచున్నారనియు, బద్ధకీవారికి లాభము సంపాదించుకొనుటకు త్రోవచూపునట్టి పారిశ్రామికాభివృద్ధిని కల్పించుటయే వారి ముఖ్యోద్దేశమనియు, ఈ ప్రదేశములతోనే ఒక కోటిరూపాయలు పెట్టి ఇండస్ట్రియల్ ట్రస్టుఫండు అనునొక పారిశ్రామిక మూలధనమును ఏర్పరిచిరట

మనియు, నిజామురాష్ట్రమున తగిన మూర్తికి ప్రయత్నములకు సహాయము చేయబడుచున్నదనియు హైదరిగారు చెప్పిరి.

ప్రపంచమంతట బంగారము నాణెముగనున్నదనుటకు సంస్థానము కలుపబడినగలగిన ప్రదర్శనములతో హైదరాబాదులోని పరిశ్రమలకును, కళలకును అన్నిటికి బహుమానములు వచ్చుటయే ప్రబల నిదర్శనము అంతేకాదు. విశేషముగా వ్యవసాయాధారముగు ఒకదేశమున పరిశ్రమాభివృద్ధిని సాధ్యమైనంత శ్రేష్ఠముగా ఎటుసాధించుట అను విషయమున హైదరాబాదు త్వరలో మార్గదర్శి కాగలదనునమ్మకము తనకు కలదనియు, ఈనమ్మకము సాధించినచో హైదరాబాదీయులు ఇండియాలోని యితర రాష్ట్రములతోను యితర సంస్థానములతోను పోటీచేయవలసి యుండునని భావించవలసినదనియు హైదరిగారు చెప్పిరి.

అయితే అన్నిటికంటెను ముఖ్యమైన దేశమంతా వ్యవసాయాభివృద్ధియు దానితోకూడ గ్రామోద్ధరణమును వ్యవసాయములు పరిశ్రమలు—కుటీర పరిశ్రమలు, పాడిపంటలు, కాటేజీ మొదలగువానిని ప్రాముఖ్యముగా చేయవలసి యున్నది. పల్లెలలో జీవించు పరిస్థితులను బాగుచేయుటకు ఎంతశ్రమపడినను ఎక్కువ కాదు. కొంతకాలమునకు పైగా జిల్లాలకు పోవువారు ఈ అవసరమును చక్కగా జ్ఞాపకముంచుకొని పల్లెల జీవితస్థితులను బాగుచేయుటకు ప్రతియత్నమును చేయవలసి యున్నది.

హైదరిగారు ఉపన్యాసము ముగించుచు తాము గుండ్రబల్ల సభల (రౌండు టేబిల్ కాన్ఫరెన్సుల) సందర్భమున లండనుకుపోయి తిరిగివచ్చిన తర్వాత తమకు ఎక్కువగా మనస్సున అగ్నమైన విషయము ఏమనగా బ్రిటిషు సివిలు సర్వీసువారు ఏ రాజకీయపక్షము ప్రభుత్వాధికారము వహించియున్నను భేదము చూపక ఎప్పటికిని ఏకవిధముగ విశ్వాసముతోను శ్రద్ధతోను తమ పనిని జూచుచుండుటయే. హైదరాబాదు సివిలియన్లును అటులుండుటకు యత్నించి ఇండియాలో సివిల్ సర్వీసులన్నిటికంటె శ్రేష్ఠమను కీర్తిని సంపాదించవలసి యున్నదని హైదరిగారు తలంచిరి.

హైదరిగారి ఉపన్యాసాంతమున వచ్చిన వారందరికి విందుచేయబడెను.

ఉద్యోగ విషయములు

మౌల్వీ మహమ్మదు రాయిసాహెబ్ (నాజరుకోర్టు న్యాయస్థానము) గారు ౧౫ రోజులు సెలవు తీసుకొన్నందున వరిరిపనులు యీదిగువ ప్రకారం ఏర్పాటుచేయ బడినవి.

సదరు నాజరుగారి పనులు మౌల్వీ మిర్ గులాం జిలానీ సాహెబ్ (మున్సిఫ్ కరీంనగరు) గారు. మున్సిఫ్ కోర్టు కరీంనగర్ పనులు, మౌల్వీ అబ్దుల్ వహీద్ సాహెబ్ ఎం, ఏ, ఎల్. ఎల్. బి. ప్రొబేషనరుగారిని ఏర్పాటు పర్చబడినది

మౌల్వీ అబుఫత్ హక్ సాహెబ్ (న్యాయాధిపతి ఇల్లెందు) గారు ౧౫ రోజులు సెలవుతీసుకొని నందున పనులకు మౌల్వీ మహమ్మదు అల్యాసుఖాన్ సాహెబ్ ప్రొబేషనరుగారిని మున్సిఫ్‌గా నియమించినారు.

మౌల్వీ లియాఖతు అలీఖాన్ సాహెబ్ (న్యాయాధిపతి తాలూకా గంగావతి) గారు ౩ రోజులు సెలవుతీసుకొని నందున పనులకు మౌల్వీ అబ్దుల్ అజీజ్ సాహెబ్ బి. ఏ; ఎల్ ఎల్, బి ప్రొబేషనరుగారిని మున్సిఫ్‌గా నియమించినారు.

పదవుల స్వీకరించుట

౨౦ బహమన్ శ్రీయుత అప్పయ్యంగారు ప్రిన్సిపల్ పోలీసు ట్రైనింగు స్కూలు లాలాముకున్ దావరలాల్ పూరణ నాయబునాజం కొత్వాలిగారి పదవిని స్వీకరించిరి. శ్రీయుత పూరీగారు రెండుమాసములకు ముందే పదవియందు నియుక్తులై తమ పనిచూచు సెలవుపై పంజాబు వెళ్లియుండిరి.

మౌల్వి అలీమొహీద్దీన్ అహమదుసాహెబ్ (నాయబునాజం మున్సరిముగారు) సెలవుపై వెళ్లినందున సీరకు దీనిని మౌల్వి మిర్జామహమ్మదు షాసాహెబ్ మహమదీయ మహబూబ్నగర్ ౨౦ బహమన్ నాయబునాజం మున్సరిముగారు పదవిని స్వీకరించిరి. మరియు మౌల్వి అహమదు ఇరాదతుల్లా సాహెబ్ [అమీర్ ఖన్నంగారు] మున్సరముగా వుండగలరు.

మౌల్వి జమాలుద్దీన్ [ముస్సరిము నాజంబందోబస్తు] గారు అగ్రికేతికందయం తిస్నా నా రాదు మొదలగువాటిని చేయుటకై బయలు దేరినారు.

నవాబు రుస్తుం జంగుబహద్దరుగారు [నాజం మున్సరము] వరంగలు, ఖమ్మం మొదలగు ప్రదేశములందు దౌరా చేయుచున్నారు.

మహబూబ్నగర్ కొత్వాలీల మీటింగు

౨౦ బహమన్ పోలీసు నాజం సా॥ కచేరీలో ౧౯-౧౭-౧౩ బహమన్ తేదులలో సభ జరిగెను అన్ని జిల్లాల మహబూబ్నగర్ తహసీలులు చేరియుండిరి. సదరు మీటింగులో శ్రీయుత ఆరంబ్యాంగు గారు అధ్యక్షతపదవిని స్వీకరించిరి. ఇతర వ్యవహార సంబంధముల విషయమేగాక మహబూబ్నగర్ సూర్యను శ్రేష్ఠమైన నిబంధనలు తెల్పిరి.

సైకిలు యాత్రికుడు

అబ్దుల్ కరీంబొగ్గా అను సైకిలు యాత్రికుడు సైకిలుపై అక్కడ వరకు వెళ్లియుండెను అక్కడనుండి తిరుపతిలో పాల్గొని తిర్గి వచ్చియుండెను సుమారు సైకిలు పైననే నగరమునకు దయచేయుచు మధ్యమధ్య గ్రామములయ జమానులతో తమ నోటుపుస్తకములపై తత్వము చేయించుకొని ౨౦ బహమన్ నగరమునకు దయచేసిరి. ఇతడు హజ్ పోవుటకు కూడా సంకల్పించుకొను చున్నాడు.

రాకపోకలు

౨౦ బహమన్ ఖాజా నవాబు మొయినొద్దీన్ ఖాన్ బహద్దరు బొంబాయి వెళ్లియుండిరి. వీరు తిర్గి ఖాజా నగరం దయచేసినారు.

౧౫ బహమన్ సాయంత్రపు రైలులో నవాబు సదరు ముఖ్తరుల్ ముల్క్ (ఫైనాన్సు) గారు వెంటనే శుక్రవారం బొంబాయి దయచేసిరి.

నవాబు సర్ హైదరు నవాజుజంగు బహదరుగారు వరంగలు స్టేషన్ లో దిగిరి. గొప్ప ఉద్యోగస్తులు స్వాగతమిచ్చి పూలహారమేసిరి నవాబుగారు బ్రాంచి సెంట్రల్ బ్యాంకు వరంగల్లు యొక్క తనిఖీ చేసిరి. మరియు వరంగల్లు సిటీ కళాశాలకు వెళ్లిరి వీరు ౧౫ బహమన్ సన్ ౧౩౪౩ ఖాజా నగరం దయచేసినారు.

ప్రైవేట్ రిసిడెంటు బహద్దరుగారు క్రిస్మస్ దినములలో వెంకటాపురం షికారు అటవిలో షికారు యున్నయెడల సెకండ్ కమాండింగ్ ఆఫీసర్, సెకండ్ కమాండింగు ఆఫీసర్, ౨ నర్సులు, ౨ కొల్పులములు, ౨ సైనులు మొదలగువారలు వెళ్లగలరు.

[మున్షీరత్]

నవాబ్ సలార్జంగ్ బహద్దరు దర్బారు బేగంగారు ౧౦ జనవరి బొంబాయి రాబడి ౧౨ జనవరి ౧౯౩౩ వరకు నగరము దయచేయగలరు.

ఇంపీరియల్ బ్యాంకు

ఇంపీరియల్ బ్యాంకు మేనేజరు గుమాస్తాలగు. వి. ఎస్. సుబ్బారావుగారు నవాబ్సుచేలు సా॥ [నాయిబ్ అబ్దుల్] గారి ఇప్పటికి ౨౦౦౦ రెండువేలు రూపాయలున్నది బ్యాంకుకి ఆమర్గారు [౩౬౩] రూపాయలున్న బ్యాంకు సెక్యురిటీ ఇప్పటికి సుబ్బారావుగారు ఇచ్చియుండిరి. సుబ్బారావుపై ఇనుపురిలో విచారణ జరుగుచున్నది:

గాదు కొన్ని ఏర్పాటు రొక్కం తనయొక్క ఇచ్చిన సబ్బా రావుకు న్యాయస్థానమున ౨౦ బహమన్ మీద శిక్ష నిర్ణయించెను. [నాజం కొత్వాలి] సా॥ ఎదుట రుజువు అయినది.

గ్రంథాలయము

గ్రంథాలయము గ్రంథాలకై అయిదువేల ఇరువదియైదు రూపాయలు మంజూరు అయినవి.

కహీంషా సంచిక

౧౭ బహమన్ తెలియుచున్నదేమనగా, కాలంసాగ్ ఉద్యోగస్తుల ఇష్టప్రకారము కహీంషా సంచికల [౧౯౩౨] సంచిక ౧౬ కి౹౹ రూపాయలు చొప్పున ఉద్యోగస్తులకొరకై ఎన్నుకొనుటకై ఆజ్ఞ దయచేసినారు

భగవద్గీతా పారాయణము

రామమహాలయమునకు క్రింది తెల్పుచున్నారు.—

సర్వసజ్జన పురుషులకు విజ్ఞాపన చేయునదేమనగా ౧౫ బహమన్ మొదలుకొని ౩౦ బహమన్ సన్ ౧౩౪౩ వరకు ప్రతిదినము రాత్రి ౭-౩౦ ఘంటలనుండి శ్రీమాన్ శాస్త్రి పండిత వంక్యా ప్రసాదుగారు రామమహల్ భవనము సమీపము హిందుస్థానియా మదరసాలో శ్రీమద్భగవద్గీతా పారాయణము ప్రారంభం చేయుచున్నారు. కనుక శ్రవణానందలాభమును పొందగలరని కోరువారలము, స్త్రీలకు ప్రత్యేకస్థలము ఏర్పాటుగలదు.

[illegible]

[illegible] విఖ్యాత [illegible] సంస్థానాధీశ్వరిగారు [illegible] శ్రీ [illegible] అనుగ్రహించియుండిరి. శ్రీవారికిని స్త్రీ విద్యాభిమానమును [illegible] విద్యాభివృద్ధి [illegible] కృతజ్ఞతాభివందనము లర్పించుచున్నాము.

బూర్గుల-రామకృష్ణారావు
బి. ఏ. ఎల్ ఎల్. బి.
మా. మాడపాటి హనుమంతరావు
కార్యదర్శులు.


గోలకొండ పత్రికకు విరాళములు

విఖ్యాతి రాజ్ఞీమణులగు శ్రీ శ్రీ గద్వాల సంస్థానాధీశ్వరిగారు రు ౧౦౦-౦-౦ శ్రీ శ్రీ అటప్రోలు సంస్థానాధీశ్వరిగారు రు ౫౦-౦-౦ లును వార్షిక విరాళములను అనుగ్రహించి యున్నారు. ఈ మొనిమిది సంవత్సరముల నుండియు యీ విధముగానే అనుగ్రహించుచున్నారు. శ్రీ మహారాణులకు పత్రికాసంఘ పక్షమున కృతజ్ఞతా వందనము లర్పించుచున్నాము.

మేనేజరు
గో॥ ప॥

నెప్ట్యూన్ అష్యూరెన్సు కి మేలైన వృద్ధి

హిందుస్థానములో భీమాకంపెనీలలో క్రొత్తగా మొదటనే వృద్ధి జెందినది



నెప్ట్యూన్ అష్యూరెన్సు ఏజంటు చాలాస్వతంత్రులు

వృద్ధినుండియే మనస్సునకు ఉత్సాహము

పెట్టుబడిదార్లనుండి పొందినది	...	౩౦ లక్షలుపైగా
పెట్టుబడివారలకు చెల్లింపు	...	౧౭ లక్షలుపైగా
సంవత్సర ప్రేమియం	...	౧ లక్షపైగా
భీమాఫండు ...	...	౧౩౦౦౦ పైగా
వ్యయము సగటున...	...	౧౦౦ కి ౮౧ రూపాయలు

మీకు డబ్బుమిగిలించు గడియారము వలయునేని డబ్బుచెల్లించ వవసరము లేకుండనే మాభీమా నెప్ట్యూన్ భీమాకమేటితో డేలీప్రేమియం పాలసీపొంది మీపాలసీని ఉచితముగా యిప్పించబడు గడియారముచే వృద్ధిపరచుడు.

ఇదియేమిటో తెల్సునా?

ఈ గడియారం తమకు సమయము చూపించునది మరియు మీకు డబ్బునుమిగుల్చు విధమును కూడా తెల్పును, పిల్లలకు చాలాఉత్తమమైన, లాభమైన ఉద్యోగము, బాలురు ఆటవస్తువులపై వ్యయపర్చు డబ్బును మాచేఉచితముగా దొరకు గడియారముతో ప్రతిరోజు అణావంతున వేసిన అదేమీభీమా. యీగడియారము అణావేయనిది సమయమును వెల్లడించదు. మీరు ప్రతిఅణావంతున గడియారముకొరకై వ్యయపరచుదురేని ౩౦ ఏండ్లవయసుగలవారికి దాదాపు౧౦౦౦ రూపాయలపాలసీపొందుదురు. సంవత్సరం బాలుడు అయిన ౩౮౦౦ రూపాయల పాలసీపొందుదురు.

ఏమి? ఇదిమంచి తరుణముకాదా?

కావలెను

పలుకుబడిగల నమ్మతగిన ఏజంట్లు

మ. ఘ. వ. నిజాంరాష్ట్రి అన్నిజిల్లాలలో

బి. హెచ్. కేల్కార్

చీఫ్ ఏజంటు, మ. ఘ. వ. నిజాంరాష్ట్రము

౩౦ సుల్తానుబజారు హైదరాబాదు

దక్కను

నెప్ట్యూన్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడు

17, ఎల్ఫిన్‌స్టోన్, సర్కిల్, ఫోర్టు బొంబాయి

మాంసముతినగూడదు

(యముడు)

విరామము వచ్చేసి తోడనే చిరిమా చిత్రగుప్తుడు యమునిచేత ఒక్క కిలమువాటుతో తల్లక్రిందులై కెప్పదాటులు దాటి 'మొదలిడినావు' అని పారిచెబుతో చిత్రగుప్తుడు జితోస్మి అనవలసినదే! యముని భయము చిత్రగుప్తునికి యున్నట్లే యమునకుగూడ గోలకొండ పత్రికాధిపతిగారి భయముగలదు వ్యాసము లంబాచౌడా యుండే ప్రాయములో ప్రాతకొగితాల కట్టక్రింద దోపురాడేనో యని గాన రెండు మాటలతో ఎత్తోస్మి అనాగెను. హింస చేయగూడదనుటకు అనేక ప్రమాణములు గలవు.

సత్యంవద ధర్మంచర అహింసాపరమోధర్మః. వేద.

శ్లో॥ అహింసా సత్యమక్రోధస్త్యాగః శాంతిరపైశునమ్
దయాభూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్॥

శ్లో॥ తేజః క్షమాధృతిః శౌచమద్రోహోనాతిమానితా।
భవంతి సంపదం దైవీమభిజాతస్య భారత

శ్లో॥ అహింసా సమతాతుష్టిస్తపోదానం గీత ౧౬ 3 అ 3
సర్వభూతానాం క్షేత్రతాః

హింసచేసినవాడు హింసబాధింపు కంసునకే హింసగిత్తినట్లుగా పాండవేయరావణులు గ్రంధములయందనేక నిదర్శనములు గలవు. భూతదయ అహింసలకు హద్దెంతవరకు యనునది ప్రశ్న. పృధివ్యాపస్తేజో వాయురాకాశాది పంచభూతములచే జీవులు సృజింపబడుచున్నవి సర్వజీవులను మూడు తరగతులుగా విభజింపవచ్చును మానవులు పశువులు, వృక్షములు ఈమూడు తరగతులును పంచభూతములచే సృజింపబడునవే. కాని తారతమ్యము గలదు మానవునకు పంచేంద్రియములు వివేచనాశక్తి, బుద్ధి అహంకారములు గలవు పశువులకు గుణములు లేవు ఆహారవిహార నిద్రామైథునములు మానవులకును పశువులకును గూడ గలవు వృక్షములకు ప్రాణము ఆహారము కలదు, విహార నిద్రామైథునములు లేవు. మనస్సు బుద్ధి అహంకారములు లేవు మనస్సు లేనపుడు బాధలేమున్నందువా! మన వ్రేళ్ళగోళ్లు, తలవెంట్రుకలు, ప్రాణమున్నవా లేవా? ప్రాణములేనిచో సంవత్సరమున ప్రవెడల్పు పొడుగున గోళ్ళు జానెడుపొడుగున వెంట్రుకలు ఎట్లు పెరుగుచున్నవి. మరి తెంపిరి పెరుగవేల! గోళ్లు వెంట్రుకలకు ప్రాణమున్నదంటావా నాయనా బ్రాహ్మణుని క్షౌరమునకు లబలబ కొట్టుకొనవేల? అట్లే చెట్లకును ప్రాణము కలదు కాని మనస్సు లేదు మనస్సులేని దానికి బాధలేదు. మనస్సులేని మనుష్యుల కార్తీకేయవలసినదే రెండవది మానవుని కాహారముగా ఏగివంచుడు శాకములను ధాన్యములను సృజించినాడు అహింసా ప్రతమునకు [illegible] మాంసము తినుట వర్జింపుము [illegible] హద్దుల చే గోచరించును

సాధ్యమగునంతవరకు తప్ప ఇతరులకు నామమాత్రము బోధింపవలదని శ్రీకృష్ణుడు గీతలయందు తెలిపియున్నాడట

ఒక పుట్టంధునకును వార్తాహరునకును జరిగిన సంభాషణ వినుము

వార్తా॥ పోతాయపల్లెలో పుల్లయ్యగారికి నవ్వు పాలు పోరబోయి చచ్చినాడు.

పు॥ సాయనా? పాలు ఎట్లావుంటవి

వా. తెలగా

పు తెల్లగా అంటే

వా పిండివలె

పు. ఎట్లావుంటదిపిండి

వా వెన్నెలవలె

పు వెన్నెల ఎట్లావుంటది.

వా. కొంగవలె

పు కొంగఎట్లావుంటది

వార్తాహరునకు విసుగుపుట్టి, ఎన్నివిధముల చెప్పినను వినికి అర్థముకాదు ప్రపంచములో నీదేవస్తువును చూడలేదు అనుకొని చేయివంకరగా వంచి అరచేతివేళ్లు క్రిందికి కొంగ ముక్కువలె చేసి కొంగయిట్లావుంటుంది అన్నాడట. గ్రుడ్డివాడు చేతినుండి వ్రేళ్లవరకు తడివిచూచి అమ్మయ్యో ఇంత లావు ఇంత పొడుగు వంకర టింకరగాయున్న పాలుకూడ నేను బతుకుతడా అన్నాడు

పుట్టంధునకు పాలస్వరూపము నిర్ణయించి చెప్పుట ఎట్లు శక్యసాధ్యము? కిరాతునకు అహింసాబోధయు పట్టిరియె అధోకనివయే శ్రీకృష్ణుడు ఆలా సెలవిచ్చినాడు. అయినను స్వార్థమునకై, కడుపుకక్కుర్తికై ఇతర ప్రాణులకు బాధకలిగించుట హింస. అదిమానుకొనుట అహింస.

ఈసిగలకు ముండ్లుగుచ్చి బాధ గలిగించినందుననే ఆజీమాంపన్నుడు కొంతన వేయబడినపుడు ఒకజంతువుయొక్క ప్రాణమును తీసినవానికెంత శిక్షయో చెప్పుము.

నీటిలోను వాయువునందును సూక్ష్మక్రిములున్నావని మాటమాత్రమున కొప్పుకొందును గాని అక్రిములు మనగర్భమందు ప్రవేశించినంతనే చచ్చిపోవుచున్నారని శ్లాఘిచెప్పవచ్చును. సింహాకిదుపునుండి వెడలిపోయిన పాకుమంతు చందమున సజీవముగానే వెడలిపోవుచున్నవేమో! మనగర్భము నుండి నులిపురుగులును ఏమడికలును సజీవముగా వెడలుచుండుట మలవిసర్జనచేయు ప్రతివ్యక్తికిని అనుభవైక వేద్యమే!

ఎక్కువమాటలను కట్టిపెట్టి తినతిండి ఉంచెనిల్లుదొరకనిచో ట్వుండుమని విధించినా ఆజ్ఞాపించినాడు హైద్రాబాదులో ఆబిడ్సు పోస్టువద్ద కల్యాణ అయ్యరుగారితో కలసి కాఫీహోటలు పెట్టుకొనగూడదు!

మా చిత్రగుప్తుడు మంచెలో యస్కి మంచులూ ఆనికేకలిడుచున్నాడు వైద్యగ్రంథములలో మాంసము తినుమనే కాదా మేహాదిరోగములకు ఉల్లిపాయను పచ్చిరమును తినవచ్చునని యున్నది పప్పుచారులో ఇంగువకుమారుగా [illegible] నుమారుగా వాడిచూడుము వైద్యగ్రంథములు ఏంటివవలె ప్రమాణములో తెలియును. వైద్య గ్రంధములలోని వస్తువులు జ్యోతిష్య శాస్త్రములగునా? గోవుల రేకలపాలు పిండుకొని దూడెలకడుపు కొట్టుచున్నావట అదిమోడా ఘాతకమును వినుగవాటు.

ఎంతపిచ్చివాడవోయి చిత్రగుప్తా! నిన్నుచూచిన జాలి గొలుపుచున్నది ఒక్కపూట గేదె పాలన్నియు దూడెకు వదలి చూడుము కడుపుకొట్టుకొనుగునో. కొటికెల్నిటు యుసుకో కనుపడును దయగల ఏనుహాజెన అరపావుపాలు అవనముగా వదలితే మనునాడు ఆదినను మారింగింటికి ఈన్వవలసినదే! ఏకు తెలియకుంటె మీపెద్దన్నయ్యను అడిగి తెలుసుకో

గడ్డి, పిండి, కుడితి దాణాపత్తి గింజలు, లేపుడుపెట్టి మేపి ఎక్కువపాలిచ్చునట్లు పెసి మూడుభాగము దూడకువదలి మిగిలిన మనము పితుకుకొనుచున్నాము ఇది దూడెల కడుపు కొట్టుటకాదు. వ్యభిచారులు, త్రాగుబోతులు, దుర్మార్గులు ఎక్కువమంది యున్నారని నిరూపించుటెట్లా? మదరు ఇండియా గ్రంధములోని వేదబుక్కులును, లంకలోహింతలోని ఉపనిషద్వాక్యములను కొరుకుటెప్పుడూ ఎక్కవపురుషునకే చంకిలయందును ౧౦ గంటల తరువాత జడ్జీల మేజాలపైనను యుండు సకల పురాణశాస్త్ర ఉపనిషద్వేదసార సంగ్రహపుమిన్నల కట్టలే సాక్ష్యము.

ఇక్కడసనే మా చిత్రగుప్తుడు కప్పదాటులు బాగా వేసినది! ఉల్లిబప్పులు మొదలగునవి అందరు తినుచున్నారట,

చిత్రగుప్తా! నీకుకావలసినది శాస్త్ర చర్చయా లోకాచారమా? లోకాచారమే అయినచో శాస్త్రములన్నియు కట్టకట్టి కొత్తకుండ గంగలో పారవేయవలసినదే! శాస్త్రము విషయమైన చర్చయైనచో లోకాచారములు విరుద్ధముగా యున్నవి

ఇ. పి. కో ౧౫౮ సెక్షనులోను దు అనగా వస్తువును దొంగిలించినవానికి ౩ నెలల శిక్షయని యున్నదనుకో దాని నతిక్రమించినవాడు శిక్షింపబడును. అట్లే శాస్త్రముల నతిక్రమించినవాడు యమునివద్ద శిక్ష ననుభవించును శేష ధర్మములను గ్రంధము చూడుము.

మానుడు దాముల మనుష్యులా? కోతులా యను సందేహము బాధించుచున్నట్లున్నది మా చిత్రగుప్తునకు! మానవుండుడు కోతియైనచో సూర్యునివద్ద సమస్తవిద్యల నభ్యసించిన వ్యాకరణకర్త ఎట్లయినాడో [illegible] కొండచిమాని కోతులలో ఒక్క వ్యాకరణమైన చదివిన కోతి పేర్నెన్నిగలవో చెప్పగలవా. ౧౯౩౦ సం॥ మద్దుంఖమార్ని [illegible] తెప్పించుకొని చూడుము

పూర్వకాలమునాడు మాంసముతినుచుండిరి యను దానికి సమాధానము మొదటివ్యాసమునందే యీయబడినది పెద్ద ఏకాదశివాడు పుట్టుటయుండును గమనకమదల నోకసాం చెనుప్పలో (అనాడు యమలోకమునకు ఎవరును రారు గనుక ఏకప్రాతపని యుంచెను)

సురపురులు పెంటె శిష్యులు గూడ [illegible]నవలెనట

చిత్రగుప్తా! మనలో మాట పరమరహస్యమును మా ఎవరితో చెప్పకు ఈలాగా చెవిలో చెప్తాను కోరటిలోని అధ్యాపకవర్గము (తెల్లదొరలు) గొడ్డుమాంసము తినువారేకదా! మనపంతులవారి పెద్దబ్బాయికిని, శాస్త్రిలవారి ద్వితీయపుత్రునకును రెడ్డిగారి చిన్నకొడుకునకును, ఐయ్యలవారు అబ్బినదా!—

కొట్లవిషయమై సందేహమున్నచో తంతినిచ్చి తెలుసుకొనుము

విద్యార్థులగు సురవరము ప్రతాపరెడ్డిగారేల వర్జించిరి యనియా? ఎందుకు వర్జించిన నేమి వర్జించినందువలన వారికెం [illegible] విద్యాబుద్ధులు శైర్యసాహసములు సన్నగిల్లినవా! చెప్పుము.

చిత్రగుప్తుని రెండవ వ్యాసములోని తక్కినవిషయములు ఆనవక, జ్ఞాపస్తుతి, అగ్నిహోత్ర, ఆవకళవక, అధికప్రసంగములుగాన జవాబీయ పనిలేదు.

చిత్రగుప్తా! ఇకనైనా జితోస్మి అనెదవా లేదా!

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా. లిమిటెడు.

మూలధనము	రూ	౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన		౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు. ,,		౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గు మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలముకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము. అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్). జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును
నరములకు శక్తినిచ్చును
జ్ఞాపకశక్తిని చురుకుదనము నిచ్చును.
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును.
బలమును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.



లోధ్ర

ఈ ఔషధరాజము సుప్రసిద్ధమగు ఓషధులచే తయారు చేయబడినది. గడచిన ముప్పదిమూడు సంవత్సరములనుండి హిందూదేశమునందే గాక పరదేశములయందుగూడ వాడబడి ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము.

ఈ లోధ్రను వాడినవారు ఇది వనితలకు వరప్రసాదమనియు, రసాయనములకు రాణియనియు; స్త్రీలపాలిట కల్పవృక్షమనియు, కొంగు బంగారమనియు, మరియు ననేక విధములుగ స్తోత్రమును చేయుచుండుట యెల్లరకును తెలిసిన విషయమైయున్నది. పెక్కుమంది స్త్రీలు ఉపయోగించి ఆరోగ్యవంతులై సుఖించుచున్నారు.

కేసరికుటీరము
ఆయుర్వేద ఔషధశాల
ఎగ్మూరు, మదరాసు

ఏజంట్లు ముత్యాల అండుకో. హైదరాబాదు




విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా ఆర్డరులు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ సర్కారు ఆలీ)
ది పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫౩, రెసిడెన్సీరోడ్డు, హైదరాబాద్.

రసము చెఱకు ప్రతిశతికి చాలాఎక్కువ వచ్చును.



చెఱకుయంత్రమును కొనునప్పుడు సహజముగా నెవ్వరాలోచించునది ఆయంత్రమువల్ల ఎంతరసమువచ్చును అనువిషయము. ఏక—

కిర్లోస్కర్ కరమత్ చెఱకుయంత్రము

ఈవిషయమున చాలా తృప్తికరమైనదని తెలియగలదు ఇది నూర ప్రతిశతి చెఱకునుండి ౭౪ వంతున రసమును ఆకర్షింప గలది ఇట్లు అది గంటకు ౪౦౦ పౌండ్ల చెఱకును పనిచేయగలదు ఈయంత్రము గట్టిదైయున్నది. దీనితో సుఖముగా పనిచేయవచ్చును.

వివరములకు వ్రాయుడు —

కిర్లోస్కర్ (బ్రదర్స్), లిమిటెడ్, కిర్లోస్కర్వాడి. (జిల్లా సతారా)

ఏజంట్లు మరియు డిస్ట్రిబ్యూటర్లు —

పాట్నిఅండుకో, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును స్టార్ ఆఫ్ ఇండియా పెన్సిళ్లును, ప్రింటింగుఇంకులుమావద్దయెల్లప్పుడు స్టాకులో నుండును వ్యాపారస్థులకు మా పుస్తకములపై వారిపేరులచ్చొత్తించి యిచ్చెదము పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరులను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను

ది డక్కన్ కమర్షియల్ అండుకో
(మద్రాసు పెన్సళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ. హైదరాబాదు.

హోలీ కల్దారు మారకముజంత్రీ

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది. వ్యాపారస్తులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాలుమాత్రమే

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనలు వేయించి మీవ్యాపారమునందు లాభము పొందుడు. [illegible] ప్రచారము చేయుచున్నది. ప్రకటనల రేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 Reg. No. M. 218

[illegible]

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.